Regd No. N. 45 / M. 3813

గోలకొండపత్రిక

మా గ్రంథాలు
గో. కథల సంచిక
పుస్తకా లయిపోయినవి
గోలకొండ పత్రికా లయం.

హిందువుల పండుగలు
ఇంతలో ఇదిమూడా దొరకదు
మరల అచ్చుకాదు.
గోలకొండ పత్రికాలయం

102553 ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ ● స్వభాను చైత్ర ● సంచిక

టూనిసియాలో మిత్రమండలి విజయములు

ఈ ఏప్రిలు ౬౭, ౬౮, ౬౯ తేదులలో నానా కేంద్రములనుండి ప్రకటితమైన యుద్ధసమాచారములను సింహావలోకనము చేసెదము.

టూనిసియా

టూనిసియాలో అన్నిరంగములలోను బ్రిటిషు అమెరికను ఫ్రెంచిసేనలు జర్మనుల ఎదుటి కాంతలను ఓడించి తాము పూర్వము ఆక్రమించిన ముఖ్యస్థానములన్నిటిని గట్టిగా నిలుపుకొనగలుగుటయే గాక కొన్నిమైళ్లును ముందుకు పోయినవి.

అన్నిటికంటె ఉత్తరరంగములో సముద్రతీర ప్రదేశముమీదుగా ఫ్రెంచిసేనలు కేప్ సెరాటు తూర్పున ౧౨ మైళ్లమేరకు ముందుకుపోయినవి.

...

రష్యా పోలెండులతో మైత్రిని తెంచుకొనుట

...

శ్రీ మేఘనాదం మొదట

హైదరాబాదు, వరంగలులో బ్రహ్మాండముగా జనులనాకర్షించిన చిత్రము

గృహస్థులు గమనింపదగినదీది. స్త్రీలు ఓర్పులేనివలన కలుగు లాభములు, వ్యభిచారమువలన కలుగు కష్టములు మొదలగు మహాకష్టములు ఎన్నో ఇందుచూపించ నయినవి.

తెరపైచూచి ఆనందించండి.

సుమతి

టికెట్లు:— నేల 0—2—0, గ్యాలరీ 0—5—0, కుర్చీ 0—8—0, సోఫా 1—0—0.

ఆర్గోసు టూరింగు టాకీసు

పుతిలిబౌలి — హైదరాబాద్

యల్. నరసింహ అండ్ సన్సు

దీనబంధు

కుట్టిన బట్టల వర్తకులు

Andhrapublishing Co.

గోలకొండ పత్రిక

స్వభాను సం॥ర చైత్ర బ॥ ౧౪ సోమవారము

ఆహార పదార్థముల సమస్య

ఇప్పుడు మన భారత దేశములో ఏవైపున చూచినను ఆహారపదార్థములను గురించిన సమస్య ఆందోళనను కలిగించుచున్నది. సామాన్య జనులకును, దరిద్రజనులకును ముఖ్యములైన ఆహార పదార్థములు సరిగా లభించక పోవుచున్నవి. ధాన్యధరలు విపరీతముగ పెరిగిపోయినవి. ఇందువల్ల ఏర్పడినస్థితి ధాన్యముల దోపిడులకు అనుకూలమై అక్కడక్కడ దోపిడులు జరుగుచున్నట్లు సమాచారములు వచ్చుచున్నవి. మన నిజాంరాష్ట్రములోను ఇదేస్థితి ఉన్నది. ఈ ఆహార సమస్యను పరిష్కరించుటకై ఇండియా ప్రభుత్వమువారును, వారి ననుసరించి రాష్ట్రీయ ప్రభుత్వములును, సంస్థానాల ప్రభుత్వములును ఇంతవరకు ధరలను హెచ్చించకుండ నిరోధించుచుండినవి. వర్తకులు ప్రభుత్వము నిర్ణయించిన ధరలకు సరకులనమ్ముటకు ఇష్టములేక ఆ సరకులను బాహాటముగ విక్రయించుటనే మానివేసిరి. ఈవిధముగ ప్రభుత్వములు అవలంబించిన చర్య కష్టమును మరింత హెచ్చుచేయుటవల్ల ఇటీవల ప్రభుత్వములు ఈ ధరల నిరోధించు పద్ధతిని క్రమముగా వదలుకొనుచున్నవి. ఇపుడు ఈసమస్యా పరిష్కారమునకు ఇంకొకమార్గమేమి యను చర్చలు ఇంకను జరుగుచునే యున్నవి. ఈమార్గములను నిర్ణయించుటకుముందు ఆహార పదార్థముల విషయమున చిక్కేర్పడుటకు కారణములను గమనించుట అవసరము.

ఇప్పటి ఆహార పదార్థ సమస్యకు కారణము పంటల లోపము మాత్రము కాదనవచ్చును. పోయిన సంవత్సరము లోకంటె ఈ సంవత్సరము ధాన్యములు పంట హెక్కువగా పండినవని ప్రభుత్వాధికారులేగాక, ఇతర జనులును చెప్పుచున్నారు. పూర్వ సంవత్సరములలో ఆహారపదార్థములు కుపయోగించు ధాన్యములు పండించిన విస్తీర్ణము కంటె ఈసారి ఎక్కువవిస్తీర్ణము అందుకై ఉపయోగించబడినది. ఇక మరి ఈ చిక్కుకు కారణమేమి? యుద్ధము ప్రారంభమైనప్పటినుండి ధరలు హెచ్చనారంభించినవి. యుద్ధములో మిలిటరీవారి అవసరముల కొఱకు రైళ్లు ఎక్కువగ ఉపయోగపడుచున్నందువల్ల, ఆహార పదార్థములను పండిన చోట్లనుండి అవసరములైన చోట్లకు చేరవేయుటకు రైలుబండ్లు సమృద్ధిగా చిక్కుటలేదు. పెట్రోలు ఎక్కువగా మిలిటరీవారలకొఱకు ఉంచుకొనబడుచుండుటవల్ల జనుల అవసరములకొఱకు మోటారులు నడిపించుటకు చాలినంత పెట్రోలు లభించుటలేదు. ఇట్లు రవాణా సౌకర్యములు లోపమేర్పడుటవల్ల అవసరములైన చోట్లకు ధాన్యములను వెంటవెంట చేరవేయు విషయమున చిక్కేర్పడి ధరలు హెచ్చుటకు సాధ్యమైనది. మరియు మిలిటరీ వారి అవసరములకై కొరెన్సీ నోట్లు ఎక్కువ చేయబడినవి. ఈవిధమున డబ్బు హెచ్చుటయు. మిలిటరీవారు మార్కెట్టులో ప్రవేశించి ధరలను లక్ష్యము చేయకుండ కొనుచుండుటయు కూడ ధరల హెచ్చుదలకు తోడ్పడుచున్నవి. ఇంతేగాక కొన్ని కొన్నిచోట్ల వ్యాపారస్థులు సరకులను ఎక్కువలాభము పొందవచ్చునను ఆశతో దాచియుంచుకొని వెంటవెంట విక్రయమునకై విడుదల చేయకుండుటయు ఈ చిక్కునకే పోషకమైనది. వర్తకుల ఈచర్యవల్ల డబ్బుగలవారు పలువురు ముందు అవస్థ యెట్లుండునో ఏమోనను భయముతో సాధారణముగా ఒక్కొక్క నెలలో వారలకు అవసరమైనదానికంటె ఎక్కువగా కొని యిండ్లలో నిలువచేసికొనసాగుటకూడ ధరలు విపరీతముగ హెచ్చుటకు కొంత ప్రేరకమైనది. ఈకారణములన్నిటిపాకము ముదిరి రెండేండ్లనుండి ధరల హెచ్చుదల వేగతిని చూపినది.

ఈచిక్కును తొలగించుటకు సరియైన సహజపద్ధతి పంటలు సమృద్ధిగా పండునట్లుచేసి, రవాణాసౌకర్యములను సరిగా ఉండునట్లుచేయుటయైయున్నది. పంటలు సమృద్ధిగా పండునట్లుచేయుటకు ప్రయత్నములు విజయవంతముగ జరుగుచునేయున్నవి. కాని రవాణా సౌకర్యముల విషయములో మిలిటరీవారు ఇప్పటికంటె ఎక్కువగ జనులకు సౌకర్యముగానుండునట్లు సర్దుకొనజాలరు. ఎక్కువవాగనులుగాని, పెట్రోలుకాని క్రొత్తవి తొందరలో లభించే ఆశలేదు, కనుక రవాణాసౌకర్యముల వ్యవస్థ చాలకుండుట యుద్ధము సాగుచున్నంతకాలము గొప్పలోటుగానే ఉండగలదు. కరెన్సీనోట్ల విస్తరణముచే కలిగిన డబ్బు హెచ్చుదలకూడ మిలిటరీవారికి అవసరముగుటచే యుద్ధకాలములో మారజాలదు. ఇందువల్ల ప్రభుత్వములు ధరలు హెచ్చకుండ నిరోధాజ్ఞలను చేయుటయు, అవి అనుకూలఫలము నొసగుటకు మారుగ మార్కెట్టులో సరకు సరిగా దొరకుటమైనను లేకుండచేయుటయు, అందువల్ల ప్రభుత్వములు ఆపద్ధతిని వదలుకొనుటయు ఇదివరలో తెలిపిన అంశమే.

ఇపుడు రేషనింగు అని ఒక క్రొత్తపద్ధతిని ప్రారంభించినారు. ఇదివిశదముగా ఏయూరిలోగాని ఒక్కొక్క యింటిలో ఎందరుఉండునది లెక్కలను వేసుకొని, ఆ లెక్క ప్రకారము ఒక్కొక్క యింటికి ఎంతెంత ఆహారపదార్థములు అవసరమౌనో నిర్ణయించి, ఆయింటిలో లభించేది సరకునంతయు వర్తకులు తమయిష్టమువచ్చినట్లు విక్రయించుట, దాచుట మున్నగునవి చేయకుండ నిరోధించి, ఉన్నదుకాణములకు, అయాదుకాణములలో కొను చుండు యిండ్లవారల అవసరములకుతగినట్లు ఆహారపదార్థములు సప్లయి అగునట్లు ప్రభుత్వమువారు వ్యవస్థచేయుట. ఇట్టిపద్ధతి బొంబాయినగరములో ఇప్పుడు బియ్యము, గోధుమల విషయమునలో అవలంబించబడుచున్నది. మన హైదరాబాదులోకూడ ఈ రేషనింగు పద్ధతిని ప్రవేశపెట్టవలెనని ఇపుడు ఆలోచనలు జరుగుచున్నవి. ప్రతియింటికి కావలసిన సామగ్రులకై చీట్లకొరకు దరఖాస్తులను పెట్టుకొని అధికారులిచ్చుట్లు తీసుకొనవలసిన కష్టమును త్రికదిక్కని బీదజనులకు కలిగించకుండ చీట్లను యింట్లకే అందించి, ఆచీట్లకు వారలవాడుక ప్రకారము దుకాణములో సరకులిప్పించవలెనని, యుటమెలైన రేషనింగుపద్ధతి. మన ప్రభుత్వమువారు ఎటువంటి రేషనింగు పద్ధతిని గురించి ఆలోచించుచున్నారో ఏమో, కాని వర్తకులు ఇట్టినిర్బంధములు రాబోవుచున్నవనగానే ముందే తమకువీలైనంత సరకును ఎక్కడెక్కడనో దాచుకొని మోసముచేయుటకు అవకాశమున్నది. కాబట్టి అన్నిటికంటెముందు ముఖ్యమైనదివీరిలో గానీఉన్న సరకు దాచబడకుండ జాగ్రత్తవహించుట యైయున్నది. ఈపనిచేసి సరియైనధరలను నిర్ణయించినచో రేషనింగు చేయవలసినంత దూరముపోవలసిన అవసరముండదు.

ఇంతకును సరకులసప్లయి లక్ష్యసరియైన నిగరాని ఎక్కువముఖ్యమని తేలినది. ఇంతదూరము తెలిసిన తర్వాత ఈవ్యవహారము ఈపర్యవేక్షణచేయుటకు ప్రభుత్వమువారు స్వయముగా నిర్వహించుటకంటె ప్రజలప్రతినిధులు, వర్తకులప్రతినిధులు, ప్రభుత్వప్రతినిధులు, రైతుల ప్రతినిధులుగల ఒకకమిటి పరముచేయుట ఎక్కువప్రయోజనకారిగ నుండునని స్ఫురించగలదు. అట్టికమిటీవ్యాపారస్థులయొక్కయు ప్రజలయొక్కయు విశ్వాసమునకు ఎక్కువపాత్రముగనుండగలదు. ఈకమిటీని ప్రభుత్వమువారేర్పరచి దానికి అవసరమైన సహాయమునుచేయుచుండవలెను. ఆహారపదార్థములు ఏయూరిలో ఎంతఉన్నవి, రాజ్యములో ఎంతపంటలుపండినవి, పండినచోట్లనుండి ఎంతెంతసరకు ఏఏచోట్లకు చేరబడినది మున్నగులెక్కలను దృష్టిలోనుంచుకొని, సరియైనధరలను నిర్ణయించుటయు ఆధరలకు ఆహారపదార్థములు దుకాణములలో అమ్మబడునట్లు చూచుటయు ఈకమిటీపనియై యుండగలదు. ఈకమిటీశాఖలుగ రాష్ట్రమంతటను ముఖ్యావసరకేంద్రములలో ఇట్టిప్రతినిధి సంఘములను ఏర్పాటుచేసి రాష్ట్రమంతటను న్యాయమైనధరలకు పదార్థములు లభించునట్లుచేయవచ్చును. మనరాష్ట్రములో ఇట్టికమిటీకి ప్రజలప్రతినిధులను, ఆంధ్రమహాసభ, మహారాష్ట్రమహాసభ కర్ణాటక మహాసభ, ఇత్తెహాదుల్ ముస్లిమీన్ మున్నగు వాటిద్వారాను, వర్తకులప్రతినిధులను సాహుకారులసంఘములద్వారాను సంపాదించవచ్చును, ఈకమిటీయందు ప్రజాహితసేవకులు ఎక్కువగానున్నచో ప్రజలకు ఎక్కువవిశ్వాసముకలిగి ఆహారపదార్థముల చిక్కువిషయములో అనుమానభయములు తక్కువగును. ఇపుడుదేశములో ఆహారపదార్థముల సమస్యకు కారణంపదార్థసమృద్ధి లోపముకాదు. కాబట్టి రేషనింగు చేయవలసినంతదూరము పోవలెలేక, స్థూలముగ తెలిపినట్టి ప్రజాప్రతినిధిసంఘముల వ్యవస్థచేయుట బాగుండగలదని మాయభిప్రాయము.

'పత్రికాస్వీకారము'

మద్రాసు మాసపత్రికలలో ఒకటియైన "శారదా" పత్రిక యొక్క (New year Number) సం॥ తెలుగు వత్సరాది సంచిక మా కార్యాలయమునకుచేరినది. ఇదిప్రతిసంవత్సరాదికి పత్రిక గిమ్మాసైజు $1\frac{1}{4}$లో చక్కని ముఖచిత్రంతో అందముగానున్నది. ఇందులో కథలు, వ్యాసములు, విమర్శనలు ఉన్నవి. అన్నిటికంటె ఎక్కువగా తెలుగుసినిమా సమస్యలను పరిష్కరించుటకు ఈపత్రిక ఎక్కువశ్రద్ధ తీసికొనుచున్నట్లు ఈసంచికనుబట్టి విశదమగుచున్నది. ఇందులో ౧౫ పేజీలోని 'సినీవాలీ' అనేభాగం తప్పక చదువతగినది.

ఈశారదమొదటినుండీ దీనిని సంచికల మూడ రాలంకర్తారు. ఈప్రత్యేకసంచిక మాత్రం సాంఘికాఖుకర్తారు ముఖ్యసమస్యల పరిష్కరించుటలోనే తనప్రతిభను ప్రదర్శించుచు ఈపత్రిక చిరస్థాయి కావలెనని కోరుచున్నాము.

దిక్చుగాంద్ర నిషేధశాసన సంబర్భములో ఏర్పాటు చేయబడిన కమిటీసమావేశము ఖుదాము తెంనాసు సాలార్జంగుగారి దేవిడీలో జరుగగలదు

* * *

గుల్బర్గా మంచినీటి కరువు

గుల్బర్గాలో మంచినీటి బావులలో నీరు ఈ ఏడు అనుకొననంతకంటె ముందుగా ఎండిపోవుట వల్ల నీటికరువేర్పడినది. అందువల్ల గుల్బర్గా తాలూక్దారుగారు గుల్బర్గాజనులకు నీటినిగూర్చి జాగ్రత్తగా పరిమితముగావాడుకొనవలెనని ఒక హెచ్చరిక చేసినారు.

ఇదేనీటి కరువువిషయమును గురించి ఆలోచన గుల్బర్గా పురపాలక సంఘసమావేశమందు జరిగెను. సభ్యులనుకై వచ్చియుండిన సూబేదారు అగు అమీర్ ఖాన్ గారిని అసమావేశమునకు ప్రత్యేకముగ ఆహ్వానించగా, వారువచ్చి అధ్యక్షత వహించిరి. త్వరలో అపట్టణములోని బావులలో నీరు ఎండిపోగలదని తాము మంచినీటి సౌకర్యములశాఖకు తెలిపిన సమాచారమును దానికి చీఫ్ యింజనీర్ గారిచ్చిన జవాబును తాలూక్దారు అగు రామెబ్బక్త్ రాయిగారు చదివి వినిపించిరి. తాలూక్దారు అసిస్టాంట్ సర్జను, మునిసిపల్ యింజనీరుగారలు ఎక్కడెక్కడ మంచినీరు ఎంతెంత దొరకునో తెల్సుకొనుటకు పట్టణములో నందు చాలాబావులను చూచిన సంగతినికూడ తాలూక్దారుగారు సమావేశములో తెలిపిరి. ఆ బావులలో నీరు రోజురోజుకు ఎండిపోవుచున్నదనియు, ఇతము ఆనీరు ఒకవారముకంటె ఎక్కువరోజులకు రాజాలదనియు వారుచెప్పిరి.

తర్వాత సభ్యులు చేసిన నానాసూచనలనువిన్న తర్వాత సూబేదారుగారు తమ అభిప్రాయమును తెలిపిరి, లారీలను తెప్పించి వాటితో కాపూరు కమలాపూరు, హీరాపూరు మున్నగు పరిసర ప్రాంతముల బావులనుండి గుల్బర్గాకు నీరుతెప్పించుటకు ఏర్పాటుచేయవలెననియు ప్రతివాడన్న నీటితొట్లను పెట్టించి వాటిలోకి నీరుపోయించి నొట్టుముద్వారా ఆనీటిని పట్టణవాసులకు అందింపచేయవలెననియు, భోస్గాచెరువులో ౧౫౦ మంది వడ్డెరులచే త్రవ్వించవలెననియు వారుసూచించిరి. సభవారు ఈసూచనలన్నిటిని అలస్యములేకుండ అమలుచేయించవలెనని తీర్మానించిరి, ముందుకు ప్రభుత్వమువారు అనుమతి నివ్వగలరను ఆశతో ఎదురు చూచుచు ముందుగా గుల్బర్గా పురపాలక సంఘమువారి ఆర్థికముకై ఖర్చులకై రూ ౨౦౦౦ లను తాలూక్దారుగారు యిప్పించగలరని సూబేదారుగారు చెప్పిరి.

మహాత్మ బసవేశ్వరుని జయంతిదినమునకు వైశాఖ ౧౩ నాడు ప్రభుత్వపుఆఫీసులకు సెలవుయిచ్చుటకుగాను మహువ. నిజాం ప్రభువర్యులకు విజ్ఞప్తి పెట్టుకొనగా ప్రభువర్యులు ఆనాడు లింగాయతు ఉద్యోగవారికి సెలవు యిచ్చుటకుగాను ఫర్మాను జారీచేసిరని శ్రీనివాసరావు మునుషాయ్కుర్ గారు తెలుపుచున్నారు.

* *

సికింద్రాబాదు(వస్క్లాబ్) మహోపకారిణీ బాలికాపాఠశాల గృహనిర్మాణనిమిత్తమై వరదు పాఠశాలబాలికలచే అపూర్వమైన నాటక ప్రదర్శనము ఏప్రిలు ౨౫వ తేది ఆదివారం "చిత్రాటాకీస్" హాలునందు గావించబడెను. తెలుగున "లవ-కుశ" నాటకము ప్రదర్శించిరి. హాలంతయు ప్రేక్షకులచే నిండెను. చిన్నబాలికలు వారివారి పాత్రపోషణను కడు నిపుణత్వముతో నిర్వహించిరి. వారిసమర్థతను ప్రేక్షకులు కడుశ్లాఘించిరి.

ఈప్రదర్శనకు శ్రీ ప్రెసిడెంటు కల్నల్ ఆర్. ఆర్.,డి. మక్కెంజీగారు అధ్యక్షత వహించిరి. యాజమాన్యమున జరిగెను. ఏడుచిత్త్యాశాఖనుజాయింటుకార్యదర్శి ప్రదర్శనకుముందుగా శ్రీవారి ప్రదర్శనమున కు సంబంధించినవారలయందరికిని అభినందనములిచ్చుచు, శ్రీకార్యనిర్వాహక సంఘముయొక్క ధనసహాయవిజ్ఞప్తి సికింద్రాబాదుపౌరులు తమ సహాయము చేయుటకు లేకపోవుటకు నమ్మకమును వెలిబుచ్చిరి.

స్కూలు ప్రెసిడెంటుగారు శ్రీయుత సి. రంగాచారిగారు పాఠశాలతరఫున శ్రీ కల్నల్ మెక్లీన్ గారికి వందనములర్పించిరి. అంత వారు గౌరవనీయులగు శ్రీ రెసిడెంటుగారిని పాఠశాలను చూచుకొనియున్న వెంటయుండవలసినదనియు, వాటిని తిలకించుటకు గాను మంజూరు చేసినగ్రాంటుకు వందనములర్పించిరి. ఇతనుగారికి నిరుడు తరఫున చేసిన శ్రీ సుబ్రహ్మణ్యముగారు మొదలగు ప్రముఖులకు ప్రేక్షకులకును వందనము లర్పించిరి. అంత స్కూలు గౌరవకార్యదర్శియగు శ్రీయుత కె. వీరాస్వామి సెకండరియగుగారు పాఠశాలయొక్క స్వప్నవస్త్రావశ్యకత ప్రజల సహాయముచే త్వరలో తీరగలదని విశ్వాసమును వెలిబుచ్చిరి. శ్రీ బ్యాహారావుగారు నగరములో నట్టి ప్రదర్శనమునకు ఓక "బాక్సాఫీస్"నిర్మించుట ఆవశ్యకమని చెప్పి ప్రేక్షకులకు వందనము లర్పించిరి.

* *

హైదరాబాదు ఖుర్షీదు కాలేజి విద్యాలయసౌధపు అర్బాయిగాజాధు ఉత్సవములలో ప్రదర్శనము గావించెను. సౌజన్యమునకునవి ప్రఖ్యాతిగాంచిన పండితులు ఉపన్యాసములు జరుగును.

నాందేడు జిల్లా మహాసభ

విశేషము

ఈ నాందేడుజిల్లామహాసభ జరిగినప్పుడు ఏప్రిలు ౧౫వ తేదినాటి సమావేశంలో హరిజనుల ప్రతినిధులు తమకష్టములనుగురించి తెలుపుకొనిరి. వజీరాబాదు, నాందేడులలో నిమ్నజాతుల ప్రాథమిక పాఠశాలలగృహములకై ధనసహాయము కోరగా, అందుకు సూబేదారుగారు ఆవిషయము హైతాబ్దారుగారికి తెల్పెదమనిరి. ఈ రాష్ట్రమందంతటను నిమ్నజాతులవారలకు ఉపయోగించు గ్రామములను విద్యాశాఖవారు ఏర్పరచవలెనని నాందేడులో వసతిగృహమునకు అవసరమైన స్థలమునుకోరగా సూబేదారుగారు ఆవిషయమును అందుకు సంబంధించిన అధికారులకు తెల్పెదమనిరి. ఉస్మాన్షాహీ మిల్లులలో పనిచేసే నిమ్నజాతీయులను నేతశాఖలోకి రానిచ్చుటలేదనియు, ఆజాతివారలకు దప్పిచ్చినను నివాసములు చిక్కుటలేదనియు, అందువల్ల ప్రభుత్వమువారు నిమ్నజాతీయులకు కొన్నినివాసములను కట్టించి యివ్వవలెననియు, సూబేదారుగారికి సూచించగా, సూబేదారుగారు ఈవిషయములో ఉస్మాన్షాహీమిల్లుల మేనేజరుగారి దృష్టి నాకర్షించెదమనిరి, ప్రజలుపరిశుభ్రయోగార్థము త్రవ్వించిన బావులకు నిమ్నజాతివారలను రానిచ్చుటలేదుకనుక వేరేబావులనుకట్టించవలసినదని కోరిరి. ఆవిధముగ కట్టించబడుచున్నవని సూబేదారుగారు చెప్పిరి.

నాందేడుకు రాత్రివేళలచేరుచుండు ప్రయాణీకులు ఉదయమువరకు బస్సులకొరకై వేచియుండుట కష్టముగానుండున్నదిగనుక వారలకొరకు ఒకషెడ్డు కట్టించుటకై రైల్వే ఏజెంటుగారికి తెలియపరచెదనని సూబేదారుగారు చెప్పిరి.

సభలో అడిగిన మరొక ప్రశ్నకు సూబేదారుగారు వాణిజ్యపరిశ్రమలశాఖవారు ఒక పరిశ్రమల పాఠశాలను పెట్టించదలచుచున్నారని చెప్పిరి.

ముదిరాజహాస్టలు పేరుబడి ముదిరాజ అతిథిగృహమునొకదానిని ఉమందికిచాలునట్లు కట్టించవలచినారు. దానికి ౬౦౦౦ రూపాయిల విరాళము లభించినది.

* * *

హైదరాబాదునగరంలో ఈవల్లాబాదును వెనుక ప్రక్కన క్రొత్తగా ఏర్పడిన బస్తీకి శ్రీ ప్రభువుగారు రాజమోహన్నగర్ అని పేరుపెట్టినారు.

* * *

నిజామాబాదులో ఆర్యమహాసభకు పోయి యుండిన నాయకులు హైదరాబాదు నగరానికి తిరిగిచేరుకొనినారు.

ఢిల్లీకి అఖిలభారతసంస్థానాల ముస్లింలీగు మహాసభకు అధ్యక్షత వహించుటకై పోయియుండిన బహాదర్ ఖాన్ గారు హైదరాబాదు నగరానికి తిరిగి చేరుకొనినారు.

* * *

ఇదివరలో నిలిపివేసికొనిన సుల్తాన్‌బజార్ గ్రంథాలయముయొక్క రజతోత్సవము ఇప్పుడు మే నెల మొదటివారంలో జరుపబడనున్నది.

* * *

మహావీర జయంతి

గుల్బర్గాలో అఖిల నిజాంరాష్ట్ర జైనసంఘముయొక్కశాఖగలదు. దానియాజమాన్యమున గుల్బర్గాలో ఏప్రిలు౧౯,౨౦తేదులలో మహావీర జయంతి శ్రీకల్లింగదేవాలయములో జరుపబడెను. మహావీరునిగురించి ఉపన్యాసములు చేయబడెను. శాఖాసంఘకార్యదర్శి చదివిన నివేదికలో జరిగిపోయినసంవత్సరమందు సదరుసంఘముయొక్క కృషివల్ల జైనదిగంబరసాధువులు గుల్బర్గాజిల్లాలో నిరాటంకముగతిరుగుటకు గుల్బర్గా సూబేదారుగారి అనుమతిలభించినట్లు తెల్పబడెను.

బస్సు ప్రయాణికులకు నిలువనీడ

ఔరంగాబాదు సూబేదారుగారు నాందేడు జిల్లామహాసభకై నాందేడుకు వచ్చియుండినప్పుడు, రూ౧౫౦౦౦లఖర్చుతో బస్సులునిలుచుచోట ప్రయాణీకులకు నిలువనీడకై కట్టించియుండినదానికి ఏప్రిలు ౧౫వతేదిన ప్రారంభోత్సవమును జరిపిరి. లోగడ జరిగియుండిన నాందేడుజిల్లామహాసభలో ఆదినము బస్సులునిలుచుచోట కడగడిని ప్రయాణీకులకు నిలువనీడకై కట్టించవలెనను తీర్మానము ఆమోదించబడియుండెనను సంగతిని ఈ సందర్భమున జ్ఞాపకముంచుకొనవలెను.

అఖిల భారత సంస్థానాల ముస్లింలీగు మహాసభ

ఈమహాసభయొక్క రెండవవార్షిక సమావేశము ఢిల్లీలో ఏప్రిలు౨౫వతేదిరాత్రి జరిగెను. దానికధ్యక్షతవహించిన బహాదర్ ఖాన్ గారు సంస్థానాల ముసల్మానులు ఉద్యమమునందు ముస్లింలీగుననుసరించి నిరించుటలేదనిరి. భారతీయ ముసల్మానులందరికి ఒక్కటే సంస్థ ఉండవలెనని సంస్థానాల ముస్లింలీగు ఆశయమని ప్రకటించి నామముసల్మానులు తప్పక పాకిస్థానమును సాధించగలరనిరి.

కాశ్మీరము,కోటా, జయపూరు సంస్థానాలలో ముసల్మానులను పీడించుచున్నారని తీర్మానము చేయబడెను.

అఖిల భారత కాయస్థ మహాసభ

గౌ॥ రాజాధర్మకరణ్ బహద్దర్ గారి

అధ్యక్షత

ఠరవ అఖిలభారత కాయస్థ మహాసభ ఏప్రిలు ౨౮ న జేసిన లక్నోలో మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వందు నిర్వాహకశాఖమంత్రియగు రాజాధర్మకరణ్ బహద్దర్ గారి అధ్యక్షతన ప్రారంభమయ్యెను. వారి అధ్యక్షోపన్యాసమందలి ముఖ్యాంశములు ఈక్రింద ప్రకటించబడుచున్నవి.

శ్రీ రాయతనను అధ్యక్షునిగ ఎన్నుకొనినందుకు కృతజ్ఞత తెల్పి, ఈకాయస్థమహాసభలు, నేషనల్ రుగుచున్న అనేకములైన మహాసభలవలె తీర్మానములతో తృప్తిపడక క్రియాకార్యములు చూపవలెనని హెచ్చరించిరి. ఏమ్బటివారు కాయస్థులలో ఉదయించిన వివాహములు గురించి ఏర్పాటు కృషి చేసినవారలను అభినందనములనుతెలిపి ఛక మందు వ్యక్తులవిభేదములను జాతి సామరస్యమును భంగపరచునంతవరకు పెంచుకొనరాదని హెచ్చరిక చేసిరి.

ఈకాయస్థమహాసభ గవారంభలో లక్నో మునిసిపాలిటీ ఛెయిర్మెన్ యం. ఎ., మున్షీ కాళీ ప్రసాద్ కులభాస్కర్ అనువారలకు ప్రారంభించబడెను. అప్పటినుండి మహాసభ గురు, ఇంతకాలములో కాయస్థసోదరులయు కాయస్థుల ఐక్యతకై కాం గ్రెస్ చేసినసేవను ప్రశంసించిరి. ఏమ్బటివారు కాయస్థులలో అనవసరము లైన సంఘసంస్కరణలను సూచించిరి. ఈమీద కొంచెములు వివాహములవిషయంలో అంగీకారముల దహంలును పాటించవలెనని. చిన్నవయస్సులో వితంతువులైనబాలికలకు పునర్వివాహములను చేయించవలెనని. స్త్రీలకుసంబంధించిన వారసత్వపు హక్కులనొసంగుటకు శాసనము చేయవలసి యుండినట్లు మహాసభ నిర్ణయించిన దాఖలా మిటీ వారి శిఫారసులను కాయస్థులు ఆదరించవలెనని. ఇంతేకాక ఇంకను అవసరములైన సంఘసంస్కరణలనుగురించి ఆలోచించుటకై ఉపసంఘము ఏర్పాటు చేయవలెననియు, ఈఉపసంఘముల సూచనలను శాసనములో చేర్చుటకై ప్రభుత్వమువారికి పంపుకొనవలెననియు రాజాగారు చెప్పిరి.

కాయస్థులు పవిత్రములు వ్యాపారము, వృత్తి మీద సంబంధమగు విద్యను నేర్చుకొని నిరుద్యోగము లేకుండ చేయవలెనని. ఇప్పుడేర్పడియున్న ఆహారపదార్థముల విషయములో శ్రీ నాయకులు ప్రస్తావించి ఉపయోగించవలెనని. ప్రతిరాష్ట్రములోను ఏసంఘమువారు ఆపదలోనున్నా ఆహారపదార్థముల విక్రయమునకై సహాయము పడిపోలదు పెట్టించవలెననిరి.

యువతీయువకులను సంస్థలను స్థాపించుటచేప్పెకొనవచ్చ అనేకములైన వేగల క్షేమముండేది భారతదేశములో వారంతా నెమ్మదిగ కాయస్థులు గెలుపొందవలసి ఆశించవలెను. అంతేకాక ప్రధానముగా మనదేశమునకు ఆత్మరక్షణకు సంసిద్ధులై స్వాతంత్ర్యమును పొందవలెను ఆశయము సంపూర్ణంగా నెరవేరవలెను. అయినను కాయస్థులు కేవలము పదవులు కోసమే చూడకూడదు కాని మహాత్ముని మార్గమును కనిపెట్టి నడవవలెనని.

ఇప్పుడు జరుగుచున్న యుద్ధములో కాయస్థులు బ్రిటిషు మిత్రమండలి పక్షము యొక్క విజయమునకై సహాయము చేయవలెనని అధ్యక్షులవారు చెప్పిరి. మరియు మ. ఘ. వ. నిజాం ప్రభువుగారికి కాయస్థులు ఋణపడియుండవలెననియు చెప్పి ముగించిరి.

జర్మనీ — అమెరికను

ఎలెక్ట్రిక్ యంత్రము

నపుంసకత్వము, ముష్టిమైథునదోషము, స్వప్న స్ఖలనము మొదలయిన పురుషాంగదోషములను నూటికి నూరుపాళ్ళు నమ్మకముగా నయముచేయ గలము. సంభోగశక్తిని నాలుగుగంటలలో తిరిగిపొందవచ్చును.

డా॥ హిందీసాహెబు లయక్ డి. (అమెరికా)
బంగారుపతకము పొందినవారు.

ప్రొప్రైటరు. (ప్రీమియర్ ఎలెక్ట్రో) మెడికల్ హాస్పిటల్

సిద్దిఅంబరుబజారు. (మసీదునకు ఎదురుగా) హైదరాబాదు-ద.
మరియు చాందినీచౌక్, ఢిల్లీ.

దగ్గును పూర్తిగా నయముచేసి కొనుటకు

ట్రేడ్-మార్క్

జాండువార్ కాంఫోకోడిన్-వాసక

1 హానికరమగు ఔషధములు ఉపశమనము కలుగజేయు మందులు కలవు కాని దగ్గును నిర్మూలింపను.
2 అప్పటికైనను, మరియు దీర్ఘకాలమునుండి ఉన్నదగ్గును కూడను పూర్తిగా నయముకాగలదు.
3. మరియు ఇతర ఊపిరితిత్తుల జబ్బులను ఆరోగ్యముగా చేయును. ఉపయోగించండి.

జాండు ఫార్మాస్యూటికల్ వర్క్సు లిమిటెడ్ బొంబాయి.

హైదరాబాదు రాష్ట్రపు ఏజంట్లు

డి. జె. పారిఖ్ అండుకో., సికిందరాబాదు.

మహాలక్ష్మీ [illegible]

[illegible]

ఆయుర్వేదము

దేశములో ఔషధములు సంగ్రహించుటచాలా కష్టముగా యుండెను. ఎందుకనగా ధరగల ఔషధములు మరియు కొద్దిఖర్చుతో ఓషధులచే ఔషధముల తయారు చేయబడినవి సంగ్రహణము మామూలీ పనికాదు నగరములోని వైద్యమహాశయులు హైదరాబాదు బయటి ఫార్మసీలనుండి ఔషధములు తెప్పించి రోగులకు అందిచ్చుచుండిరి. కానియిప్పుడు

వాసుదేవ ఆయుర్వేద ఫార్మసీ

స్థాపన అయినప్పటినుండి చాలా వెలగల ఔషధములు, భస్మములు ద్రావకములు, షర్బతులు మొదలగునవి సులభముగా సంగ్రహించబడును.

మేనేజరు:-

వాసుదేవ ఆయుర్వేద ఫార్మసీ, లిమిటెడ్

షాహర్గా ఉస్మానీ, తారుఆఫీసుఎదురుగా హైదరాబాదు-దక్కన్.

khan&sons

హానీమాన్

హోమ్యోపతిక్ దవాఖానా

సాగర్ టాకీసు ఎదురుగా
హైదరాబాదు-దక్కన్.

నమ్మకమైనమందులు!! స్వల్పధరలు!!

మావద్ద అన్ని హోమియోపతి మరియు బయోకెమిక్ ఔషధములు అన్ని పొటెన్సీలలో ద్రావకములు గాగానిమాత్రరూపముగాగాని అమ్మకమునకు సిద్ధముగా యుండును.

మరియు

కుటుంబ ఔషధముల పెట్టెలు, చిన్నతోలుపెట్టెలు, జేబుపెట్టెలు, హోమియో మరియు బయోకెమిక్ పుస్తకములు తెలుగులో మావద్ద దొరకును.

Khan and Sons)

స్త్రీ పురుషుల దీర్ఘవ్యాధులు

ఎట్టివైద్యులు కుదరక ప్రాణము విసిగి నిరాశచెందిన రోగములన్నియు యిక్కడికి వచ్చువారికి కుదుర్చుటకు గ్యారంటీ. జాబు వ్రాసిన జవాబు పంపబడును.

డాక్టర్ రత్నం అండుసన్సు,
మెడికల్ హాల్, 252 చి. మలకపేట,
హైదరాబాదు.

హైదరాబాదులో

[illegible]

వరా:—

మహబూబుకీ మెహిందీ మొహల్లా
ఇంటి నెం. [illegible], హైదరాబాదు-ద.

Khan and sons

ఇంఫాంటోలా

రాబోవుసంతతిని సంతోషకరమైనదిగను ఆరోగ్యకరమైనదిగను తయారుచేయుము

శిశువులయొక్క వృద్ధికి అవసరమైన జీర్ణకోశములను దృఢపరచును. మరియు వారిని అన్నివిధములైన శిశురోగములనుండి కాపాడును. పండ్లు వచ్చునప్పుడు కలుగు జబ్బులకు చాలా ప్రయోజనకరమైనదని నిరూపించబడినది.

అన్ని చోట్లను దొరకును

తయారుచేయువారు:—

హైదరాబాదు కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్

Khan andsons హైదరాబాదు-దక్కన్

పెండ్లి

ఈరోజులకొరకు ప్రత్యేకముగా మేము చాలాఅందమైన బట్టల సరకును అద్భుతముగా నిలువచేసినాము.

ఈ నిలువలో

[illegible] మీరు తొందరగావచ్చి ఈ క్రింది దుకాణములో ఎంత అందముగా యున్నవో చూడగలరు.

కేవల్రామ్ కింగ్స్వే

Khan andsons సికిందరాబాదు.

నాశిత్రర్

అన్నివిధములగు దగ్గులు, క్షయ, ఉబ్బసము మొదలగు అన్ని శ్లేష్మవ్యాధులకు [illegible] ముగా పనిచేయు అద్భుతమందు దొరుకును
సికిందరాబాదు, హైదరాబాదు మందుషాపులలోకూడ దొరకును.

డిస్ట్రిబ్యూటర్సు: ఈశ్వర ఫార్మసీ,
పి. బి. 127. మద్రాసు.

లైఫ్ డిపెండెంటు కొనుటవలన మీ కుటుంబమునకు

రు. 5000 ల

దివ్యమైయున్న సంరక్షణ

మరియు [illegible] రు. 2-4-0 [illegible]

[illegible]

ది [illegible]

[illegible]

కావలెను: { [illegible]

ఆంధ్ర గ్రంథాలయము

"గోనబుద్ధారెడ్డి సమాదులను"

Great minds meet

Yes after 20 years

ఉపనయనమున లేయ్యాల నొప్పియున్న
అంధ్రభాషుని కావ్యంబు గాఢ్యంబు కాదు
హాయిసంపైన సంస్కృత పక్వమైన
కాకమ్మష్టం బహుళ్యంబు కాని యుష్టు.

సు. ప్ర.

అమృతసిద్ధి

ద్వితీయఆర్య సమ్మేళనము

(స్వ-వి) నిజామాబాదు ౨౦-౪-౫౨ఫ. నిజాంరాష్ట్ర ద్వితీయఆర్య సమ్మేళనము తా|౧౭ ఖుర్దాదునాడు అధ్యక్షులవారి ఊరేగింపుతో ప్రారంభమయ్యెను. అధ్యక్షులగు శ్రీ గణపతికాశీనాథ శాస్త్రిగారిని మరియు శ్రీ నారాయణ రెడ్డి గారిని ఒకరథముపై నధిష్టింపజేసి (౧౫) కోసుల పొడవుగల ఊరేగింపు మహాశోభాయమానముగా జరిగెను. పోలీసు అధికారులకూడా సాయముగాక్లారికి సమ్మతించినది.

జనసమావేశము ఒకవోరకాడ ఊరేగింపులో చేరలేదు. కొంతజనము నిలుకట్టుకొని మాసునన్నదిని చుండెను. కొంతజనము ఇళ్లపైకప్పులనుండి చూచుచుండిరి. మొత్తము పదివేలకంటె హెచ్చుగానుండిరి. రెండువందల (౨౦౦) మంది స్త్రీలు కూడ ఊరేగింపులో నుండిరి.

అదేసాయంత్రము మహాసభలో శ్రీ అధ్యక్షుల వారిపరిచయమును శ్రీ నరేంద్రగారు, శ్రీ బన్సీలాల్ వకీలుగారుగావించిరి. కార్యదర్శిగారు అధ్యక్షులవారిని పుష్పమాలలతో నలంకరించిరి. శ్రీ ప్రేమచంద్రగారు భజన, ఈశప్రార్థన గావించిరి. [illegible]

[illegible]

అంధ్ర బాలికా పాఠశాల

(ఒ.వి.) ఖమ్మంమెట్టు: ౨౩-౪-౪౩.

ఆంధ్రబాలికా పాఠశాల బాలికలు తమ ప్రధానోపాధ్యాయుల రాజీనామాను అంగీకరించినందులకు తమఅసమ్మతిని తెల్పుచు సమ్మె చేయుచున్నట్లు గోల్కొండపత్రికలో ప్రకటింపబడినది. అందుపై అధ్యక్షులవారు బాలికలను పాఠశాలకు పంపవలసినదనియు బాలికల పోషకులకు విజ్ఞప్తిని పంపిరి. అంతట బాలికలు పాఠశాలకు వచ్చుచున్నారు. పాఠశాల పరీక్షలు జరుగుచున్నవి.

తీర్మానములు

[illegible]

చందా వివరాలు
సంవత్సరము చందా 6 హాలీ రూపాయలు
ఆరు నెలలకు „ 3-11-0 „
బ్రిటిషిండియాలో సంవత్సరం చందా కల్దారు
విడి పత్రిక 0-1-6
పాత పత్రిక వెల ప్రత్యేకము.

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM
— FOR —
ADVERTISFMENT

Volu 17 — No 98 | *Published on every Monday and Thursday Hyderabad Dn* | 3—5—1943

నిజాం రాష్ట్ర దశమాంధ్ర మహాసభ

అధ్యక్షుని ఎన్నిక ఫలితము

(ప్రతినిధి)

నల్లగొండ ఆంధ్ర మహాసభ [illegible] ప్రతినిధుల సమావేశము జిల్లా ఆంధ్రజనసంఘ కమిటీ యొక్క [illegible]. దశమాంధ్రమహాసభాధ్యక్షులుగా అభ్యర్థులుగా నిలిచిన యీ క్రింది మహాశయుల నామములకు ఓటులు వచ్చినవి. శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారికి (12) ఓట్లువచ్చెను. శ్రీ మందుముల నర్సింగరావుగారికి (11) ఓట్లు వచ్చెను.

శ్రీయుత కొండా వెంకటరంగారెడ్డిగారికి [illegible] (2) [illegible] ఓట్లు [illegible].

[illegible] (10) మంది స్థాయిసంఘసభ్యులు ఎన్నుకొనబడిరి. [illegible] యింకనూ తెలియవలెను.

[illegible] జిల్లాలలో ప్రతినిధుల సమావేశములో అధ్యక్షులు, స్థాయిసంఘసభ్యుల ఎన్నికలు జరిగినవి. [illegible] తెలియవలసియున్నది.

శ్రీ వెంకటరంగారెడ్డిగారికి		శ్రీ నర్సింగరావుగారికి
1. వరంగల్లు	163	3
2. మహబూబునగరం	[illegible]	[illegible]
3. హైద్రాబాదు	[illegible]	[illegible]
4. [illegible] జిల్లా	[illegible]	[illegible]
5. మెదకు	[illegible]	[illegible]
6. నల్లగొండ	[illegible]	[illegible]
	3[illegible]	20[illegible]

కరీంనగరం నిజామాబాదు జిల్లాల లెక్కలు సరిగా తెలియలేదు.

స్థాయిసంఘ సభ్యులు

హైద్రాబాదు జిల్లా

1. శ్రీ [illegible] హనుమంతరావు, 2. [illegible] కృష్ణరావు, 3. మందుముల నరసింగరావు, 4. ఎస్. వెంకటస్వామి, 5. కృష్ణస్వామి ముదిరాజు, 6. శ్రీనివాసరెడ్డి, 7. [illegible] నరసింహులు, 8. [illegible] శర్మ, [illegible] గారలు.

మహబూబునగరు జిల్లా

1. [illegible] రామచంద్రరావు, 2. [illegible] హనుమంతరావు, 3. [illegible] రామచంద్రరావు,

4. వెంకట నారాయణరెడ్డి, 5. [illegible] వెంకటేశ్వరరావు, 6. [illegible] నరసింహులుగుప్త, 7. [illegible], 8. [illegible] నరసింహులుగుప్త, 10. చక్రపాణి [illegible] గారలు.

వరంగల్ జిల్లా

1. [illegible] రంగారావు, 2. [illegible] లింగము, 3. కాళోజి [illegible] రావు, 4. [illegible] నారాయణ గుప్త, 5. [illegible] చంద్రరావు, 6. అ[illegible] వెంకటరామయ్య, 7. [illegible], 8. [illegible] లక్ష్మారెడ్డి, 9. [illegible] వెంకట [illegible] రావు, 10. [illegible] నారాయణరావు గారలు.

అత్రాపుబల్దా జిల్లా

1. కొండా [illegible] రెడ్డి, 2. సత్యనారాయణరెడ్డి, 3. యం. గోపాలరెడ్డి, 4. వెంకటరామరావు, 5. డి. రామారెడ్డి, 6. సీతారాంరెడ్డి, 7. బి. ఉమారెడ్డి, 8. ఎం. గోపాలరెడ్డి, 9. డాక్టరు చెన్నారెడ్డి, 10. శ్రీమతి ఆర్. నారాయణరెడ్డిగారలు.

నల్లగొండజిల్లా

1. శ్రీమేదు [illegible] రెడ్డి, కొలనుపాక
2. శ్రీమేదు రామచంద్రారెడ్డి కొలనుపాక
3. శ్రీమేదు కమలాదేవి కొలనుపాక
4. శ్రీమేదు జి. గోపాలరెడ్డి
5. శ్రీమేదు నరసింహారెడ్డి
6. శ్రీమేదు [illegible] వెంకటరామారావు
7. శ్రీమేదు [illegible] వెంకటరామారావు (కొనగలు)
8. శ్రీమేదు జి. ఎస్. గుప్త
9. శ్రీమేదు డి. రాజారెడ్డి
10. నారసింహారెడ్డి — గారలు.

మెదకు జిల్లా

(1) వెంకటేశ్వరగుప్త (2) జి. రామారెడ్డి (3) [illegible] శ్రీనివాసరావు (4) వెంకటరామేశ్వర [illegible] (5) వెంకట [illegible] రెడ్డి (6) బి. నరసింహులు (7) [illegible] నారాయణ, (8) [illegible] (9) [illegible] (10) శ్రీపతిరావు గారలు.

నిజామాబాదు జిల్లా

(1) బి. [illegible] రావు, (2) జి. నారాయణరెడ్డి. (3) లింగప్ప [illegible] గారలు.

కరీంనగరంజిల్లానుండి ఎన్నుకొనబడిన స్థాయి సంఘసభ్యుల పేర్లు ఇంకను తెలియరాలేదు. ఇంత వరకువచ్చిన పేర్లలో [illegible] మంది [illegible] ఉన్నారు.

అస్సాంలో పట్టణముపై జపానీయ విమానాలు

అస్సాంరాష్ట్రములో [illegible] పట్టణము పై [illegible] కొన్నివిమానాలు [illegible] చేయబడెను. అమెరికను విమానాలు [illegible] కొంతసేపటికి శత్రువిమానాలు వెళ్లిపోయినట్లు [illegible] చేయబడెను. అమెరికను విమానాలన్నియు సురక్షితంగా తిరిగివచ్చినవి.

హైద్రాబాదు రేడియోలో తెలుగు కార్యక్రమము

[illegible] హైదరాబాదు [దకన్] రేడియోలో సాయంకాలము [illegible] తెలుగుకార్యక్రమము జరుగును. [illegible] రామానుజాచారిగారు [illegible]. తర్వాత సంగీతము [illegible] వార్తలు [illegible] జరుగగలదు.

శ్రీబిరారు యువరాణి
నగర సంరక్షణ
మహిళాదళము

బులెటెను నెం: [illegible]

ఖాళీచేసి వచ్చినవారు

బర్మానుండియు మలయానుండియు ఖాళీచేసివచ్చిన భారతీయులు సహాయము కావలసినయెడల స్వయముగ మిసెసు సి. బీ. [illegible] వారిని కలుసుకొనవలెను. వీరు శ్రీబిరారు యువరాణి నగరసంరక్షణ మహిళాదళము యొక్క [illegible] వ్యవహార్త.

స్థలము: శ్రీ బిరారు యువరాణి, నగర సంరక్షణ మహిళాదళ కార్యస్థానము. ఏ. ఆర్. పి బిల్డింగ్సు సైఫాబాదు.

దినములు: [illegible] వారములు

కాలము: [illegible] మొదలు [illegible] గంటలవరకు.

స. [illegible]-2-[illegible] [illegible]

హైద్రాబాదు భూములకు నీటిచిక్కు

[illegible] సంవత్సరం యీచెరువుక్రింద [illegible] చెప్పవచ్చు. [illegible] చెరువులో [illegible] కాలువలవరకే [illegible] వచ్చిందన్నారు. [illegible] కాల్వలక్రింద [illegible] చేయించారు, మరి కొందరు [illegible]. [illegible] పూర్తి [illegible] కాల్వక్రింద వున్నది. [illegible] కాల్వక్రింద [illegible] పూర్తి [illegible] చెప్పినారు. [illegible] చేసినాము. [illegible] పెట్టినాము. [illegible] ప్రారంభం. [illegible] జూలియిచ్చేవారు.

[illegible] యేమిచేస్తాము? [illegible]

[illegible] వచ్చారు. [illegible] పెట్టుకొమన్నారు. [illegible] పొలంగింజపాలు పోసుకొనుచున్నది.

[illegible] ఎకరమునకు —

రు. 15-0-0	పనిపెంట
10-0-0	పేరు నెనగపండి
2-0-0	నాటుకూలి
[illegible]-0-0	కిరాయినాగళ్లు
[illegible]-0-0	నాటుముక్క పెంటఖర్చు
రు. [illegible]-0-0	మొత్తం

[illegible] ఖర్చుపడి పెట్టితే [illegible]. [illegible] ఎవరుకట్టిస్తారు? [illegible] రైతులు [illegible] గవర్నమెంటువారు [illegible] ప్రార్థించుచున్నాము.

ఇట్లు,
పాటిబండ్ల సత్యనారాయణ.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B.A., B.L.,